# ప్రజాస్వరం
PRAJASWARAM
తెలుగు దినపత్రిక

MHR TV
www.MHRtv.com

మెదక్ | సంపుటి: 18 సంచిక: 341 | గురువారం, 08 ఆగస్ట్ 2025 | పేజీలు: 06 వెల: రూ.1

Circulated By: Hyderabad-Medak-Sangareddy-Nalgonda-Warangal-Nizamada-Vijayawada-Guntur-Vizag Adilabad Kurnool | www.prajaswaramdaily.com




## ఈసీ చేతిలో ప్రజాస్వామ్యం

# ఖూనీ

**ఈసీ, బీజేపీ కుమ్మక్కయ్యాయి**
**ఎన్నికల ప్రక్రియను నీరుగారుస్తోంది**
**మహారాష్ట్రలో 5 నెలల్లో**
**కోటి ఓట్లు పెరగడంపై ప్రశ్నలు**
**ఓటర్ల జాబితాల్లో అవకతవకలున్నాయి**
**సీసీటీవీ ఫుటేజ్, డేటా ఇవ్వట్లేదు**
**కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ**

**నేషనల్ బ్యూరో, ప్రజాస్వరం :**

కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ)పై కాంగ్రెస్ అగ్ర నేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సంచలన ఆరోపణలు చేశారు. ఈసీ ఇప్పుడు ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించే సంస్థగా కాకుండా, దాన్ని ఓ క్రమపద్ధతిలో కూల్చివేయడానికి సహకరిస్తోందని ఆయన తీవ్రంగా విమర్శించారు. బీజేపీతో ఈసీ కుమ్మక్కై ఎన్నికల ప్రక్రియను పూర్తిగా తారుమారు చేస్తోందని కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ధ్వజమెత్తారు. ఎన్నికల ప్రక్రియ, ఓటర్ల

మిగతా 2లో..

# ఓవైసీ కుటుంబానికి

# సీఎం పదవి!

**మజ్లిస్ పార్టీ చెప్పినట్లే**
**పరిపాలన చేస్తారు**
**తెలంగాణ దేంట్లో**
**దేశానికి మోడల్**

**బీసీల మెడలు కోసి**
**మజ్లిస్ చేతిలో పెడుతున్నారు**

**కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి**
**సంచలన వ్యాఖ్యలు**



**తెలంగాణ బ్యూరో, ప్రజాస్వరం :**

కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి, మాజీ సీఎం కేసీఆర్‌లు బీసీల మెడలు కోసి మజ్లిస్ చేతిలో పెడుతున్నారని మండిపడ్డారు. మజ్లిస్ పార్టీ చెప్పినట్లే నడుస్తారని, పరిపాలన చేస్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీని అడ్డుకునేందుకు.. ఓవైసీ కుటుంబానికి ముఖ్యమంత్రి పదవి ఇచ్చినా ఆశ్చర్యం లేదని పేర్కొన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి బీసీలకు అన్యాయం చెయ్యడంలో కాంగ్రెస్ కక్ష్యపూరితంగా వ్యవహరిస్తుందని కిషన్ రెడ్డి విమర్శించారు. కాంగ్రెస్ పోరుబాట ధర్నా నేపథ్యంలో ఢిల్లీలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. 'రిజర్వేషన్లతో ఎవరిని మోసం చెయ్యాలని అనుకుంటున్నారో రాహుల్ గాంధీ చెప్పాలి. ఇది దేశానికి ఆదర్శమా?, తెలంగాణ దేంట్లో దేశానికి మోడల్. బీసీల మెడలు కోయడంలో తెలంగాణ

మిగతా 2లో..



## అందుకే

# రాలేదు..

**రాహుల్, ఖర్గే శిబుసోరేన్**
**అంత్యక్రియలకు వెళ్లారు**
**ఢిల్లీలో బీసీ రిజర్వేషన్ ధర్నాకు**
**అందుకే గైర్హాజరు**
**క్లారిటీ ఇచ్చిన మంత్రి**
**కోమటిరెడ్డీ వెంకటరెడ్డి**

02



## పూజారిదే

## తుది నిర్ణయం

**పద్మనాభస్వామి ఆలయం బి-**
**నేలమాళిగపై ఉత్కంఠ**
**ఐదేళ్ల విరామం తర్వాత**
**పాలక, సలహా మండళ్ల**
**సమావేశంలో చర్చ**
**తుది నిర్ణయం తీసుకునే**
**బాధ్యత ఆలయ తంత్రికే**
**అప్పగింత**

02



## ఓ పనికి మాలిన

# మంత్రి?

**ఇంట్లో నుంచి**
**బయటికి రాడని ఫైర్**
**కమీషన్లు, పర్సంటేజీల**
**గురించి పట్టించుకుంటాడు**
**వేరే జిల్లా వాడికి మెదక్ జిల్లా**
**గురించి ఏం తెలుసు**
**మరోసారి కొత్త ప్రభాకర్ రెడ్డి**
**వివాదాస్పద వ్యాఖ్యలు**

**తెలంగాణ బ్యూరో, ప్రజాస్వరం :**

దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి మరోసారి వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, మంత్రులు దామోదర రాజనర్సింహ, వివేక్‌లను ఉద్దేశించి వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. మెదక్ జిల్లాకి ఓ పనికి మాలిన మంత్రి ఉన్నాడని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇంట్లో నుంచి బయటికి రాడని.. కమీషన్లు, పర్సంటేజీల గురించి మాత్రమే పట్టించుకుంటాడని విమర్శించారు. జిల్లా మంత్రి ఒకరైతే.. జిల్లా మీద

మిగతా 2లో..




## సహనం కోల్పోయిన

## బీఆర్ఎస్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి

**కొమురం భీం జిల్లా**
**జన్కాపూర్‌లో రేషన్ కార్డుల**
**పంపిణీ కార్యక్రమం**
**కాంగ్రెస్ నేతపై**
**వాటర్ బాటిల్ విసిరిన**
**బీఆర్ఎస్ మహిళా కోవలక్ష్మి**
**ఎమ్మెల్యేకు వ్యతిరేఖంగా శ్యాం**
**నాయక్ అనుచరులు నినాదాలు**



02

## అపాయింట్మెంట్ రాకుండా

# అడ్డుకున్నారు

**రాష్ట్రపతిని కలిసేందుకు**
**10 రోజుల క్రితమే అపాయింట్మెంట్ కోరాం**
**ప్రధాని మోడీ, కేంద్ర మంత్రి అమిత్ షా అడ్డుకుంటున్నారు**
**తెలంగాణలో జనగణనలో కులగణన చేశాం**
**రాహుల్ హామీ మేరకు బీసీలకు రిజర్వేషన్లు ఇస్తున్నం**
**అసెంబ్లీలో రెండు బిల్లులు చేసి గవర్నర్‌కు పంపినం**
**ఢిల్లీలో బిల్‌ను ఆలస్యం చేస్తున్నారు**
**జాతీయ స్థాయిలో పోరాటం జరగాలని భావించాం**
**ముఖ్యమంత్రి రేవంత్ సంచలన వ్యాఖ్యలు**



**నేషనల్ బ్యూరో, ప్రజాస్వరం :**

బీసీ బిల్ ఆమోదం కోసం కేంద్రం పై ఒత్తిడి తెచ్చేందుకు తెలంగాణాలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఢిల్లీలో పోరాడుతోంది. సీఎం రేతంత్ రెడ్డితో సహా, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ధర్నాలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. తెలంగాణలో జనగణనలో కులగణన చేశాం.. తెలంగాణ ప్రభుత్వం రాహుల్ హామీ మేరకు బీసీలకు రిజర్వేషన్లు ఇచ్చేందుకు సిద్ధమైంది. బీసీలకు రిజర్వేషన్ల కోసం అసెంబ్లీలో రెండు బిల్లులు చేసి గవర్నర్ కు పంపాము.. స్థానిక సంస్థల్లో 42 శాతం కోసం ఆర్డినెన్స్ కూడా గవర్నర్ కు పంపామన్నారు. క్షేత్ర స్థాయిలో మేం చేయాల్సిన ప్రయత్నాలు చేశాం.. అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఆమోదం జరిగింది.. ఢిల్లీలో బిల్‌ను ఆలస్యం

మిగతా 2లో..

## ఆ పది మంది

# పని ఖతం



**కాంగ్రెస్ పాలనలో ఫిరాయింపు**
**ఎమ్మెల్యేల పరిస్థితి ఆగమాగం**
**సుప్రీంకోర్టు అడిగితే తాము**
**బీఆర్ఎస్‌లోనే ఉన్నామంటున్నారు**
**రేవంత్ సమక్షంలో వేసుకున్న**
**కండువా దేవుడిది అంటున్నారు**
**బీఆర్ఎస్ వర్కింగ్**
**ప్రెసిడెంట్ కేటీఆర్**

02

# హైదరాబాద్‌లో కుండపోత వర్షం

- **వచ్చే రెండ్రోల పాటు విస్తారమైన వర్షా లు..!**

**హైదరాబాద్, ప్రజాస్వరం :**

హైదరాబాద్ సిటీలో పెనుగాలులతో కుండపోత వర్షం కురుస్తోంది.. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, ఫిలింనగర్, గచ్చిబౌలి, కొండాపూర్, మియాపూర్, హిమాయత్‌నగర్, లక్డీకపూల్, నాంపల్లి సహా పలు ప్రాంతాల్లో భారీ వర్షం పడుతోంది.. పంజాగుట్ట, ఎస్ఆర్ నగర్, అమీర్‌పేట్, మాదాపూర్, కొండాపూర్, బయోడైవర్సిటీ, ఐకియా సెంటర్, ఏఎంబీ, ఇనార్బిల్ మాల్, కొండాపూర్, గచ్చిబౌలి, రాయదుర్గం, హైటెక్‌సిటీలో భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది.. వాహన దారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వచ్చే 2 రోజులపాటు రాష్ట్రంలో విస్తారమైన వర్షాలు పడే అవకాశం ఉంది. హైదరాబాద్‌తో పాటు రాష్ట్రంలో భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. రానున్న రెండు రోజులు వర్షాలు ఉంటాయనే సమాచారం ఉన్నందున కలెక్టర్లు జిల్లాల్లోని అన్ని విభాగాలతో ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించాలని సీఎం ఆదేశించారు. హైదరాబాద్ లో పలు ప్రాంతాల్లో అర్ధరాత్రి వరకు భారీ వర్ష సూచన ఉన్నందున అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాలన్నారు. జీహెచ్‌ఎంసీతో పాటు పోలీస్, ట్రాఫిక్, హైడ్రా విభాగాల అధికారులు ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించాలని.. లోతట్టు ప్రాంతాల్లో తగిన ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని సూచించారు. సిటీలో ప్రజలు అత్యవసరమైతే తప్ప తమ ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని పేర్కొన్నారు. ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా, విద్యుత్ అంతరాయం లేకుండా అధికారులు తగిన చర్యలు చేపట్టాలని.. వర్షాలు, వరదలతో ఎటువంటి పరిస్థితి వచ్చినా ఎదుర్కొనేందుకు, ఎలాంటి సహాయమైనా అందించేందుకు అధికారులు అందుబాటులో ఉండాలని ఆదేశించారు.

# సహనం కోల్పోయిన ఎమ్మెల్యే కోవ లక్ష్మి

- **కొమురం భీం జిల్లా జన్కాపూర్‌లో రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం**
- **కాంగ్రెస్ నేతపై వాటర్ బాటిల్ విసిరిన బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యే**
- **ఎమ్మెల్యేకు వ్యతిరేఖంగా శ్యాం నాయక్ అనుచరులు నినాదాలు**

**తెలంగాణ బ్యూరో, ప్రజాస్వరం :**

కొమురం భీం జిల్లా కేంద్రంలోని జన్కాపూర్‌లో రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో గొడవ జరిగింది. కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. ఈ క్రమంలో సహనం కోల్పోయిన ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి.. స్టేజీ మీద నుంచి వాటర్ బాటిల్‌తో కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ శ్యాం నాయక్‌పై దాడి చేశారు. దాంతో ఎమ్మెల్యేకు వ్యతిరేఖంగా శ్యాం నాయక్ అనుచరులు నినాదాలు చేశారు. రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో కాసేపు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ ఘటనపై ఎమ్మెల్యే కోవ లక్ష్మి స్పందించారు. 'నేను ఎమ్మెల్యేను. ప్రభుత్వం చేపట్టిన రేషన్ కార్డులు పంపిణీ చేస్తుంటే అడ్డుంకుంటున్నారు. మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలు నెరవేర్చాలని సమావేశంలో మాట్లాడుతుండగా.. కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ శ్యాం నాయక్ అడ్డుపడ్డారు. రాజకీయాలు మాట్లాడవద్దంటూ శ్యాం నాయక్, ఆయన అనుచరులు నాతో వాగ్వాదంకు దిగారు. ఏ అధికారం ఉందని రేషన్ కార్డుల పంపిణీ చేస్తున్నారని ఆయనకు అడిగే అధికారం ఎక్కడిది. అధికారిక కార్యక్రమంలో ఆయనెందుకు పాల్గోనాలి. నన్ను ఎందుకు నిలదీస్తారు. ఆదివాసీ మహిళను అయిన నాపైన దాడి చేయడానికి వచ్చారు. శ్యాం నాయక్ రౌడీలను పట్టుకోని వచ్చారు. మహిళ అని చూడకుండా సిగ్గుశరం అని మాట్లాడాడు' అని ఎమ్మెల్యే కోవ లక్ష్మి మండిపడ్డారు. మరోవైపు కాంగ్రెస్ నేత శ్యాం నాయక్ కూడా స్పందించారు. 'ఎమ్మెల్యే కోవ లక్ష్మి అవగాహన రాహిత్యంతో వ్యవహరించారు. ప్రభుత్వంకు వ్యతిరేఖంగా మాట్లాడొద్దన్నాను. అలా ప్రశ్నిస్తే వాటర్ బాటిల్‌తో నాపై దాడి చేశారు. ఎమ్మెల్యే తీరును నేను ఖండిస్తున్నా. బీఆర్ఎస్ పార్టీ అధిష్టానం ఎమ్మెల్యే లక్ష్మిపై చర్యలు తీసుకోవాలి. ఎమ్మెల్యే నోటికి వచ్చినట్టుగా దురుసుగా మాట్లాడారు' అని శ్యాం నాయక్ చెప్పారు. ఎమ్మెల్యే కోవ లక్ష్మి, కాంగ్రెస్ నేత శ్యాం నాయక్ మధ్య ఘటనతో జన్కాపూర్‌లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.

# పూజారిదే తుది నిర్ణయం

- **పద్మనాభస్వామి ఆలయం బి-నేలమాళిగపై ఉత్కంఠ**
- **ఐదేళ్ల విరామం తర్వాత పాలక, సలహా మండళ్ల సమావేశంలో చర్చ**
- **తుది నిర్ణయం తీసుకునే బాధ్యత ఆలయ తంత్రికే అప్పగింత**
- **సుప్రీంకోర్టు ఆదేశాల తర్వాత ఎలాంటి పురోగతి లేదని ప్రభుత్వ ప్రతినిధి ప్రస్తావన**
- **రహస్యాలు, ఆధ్యాత్మిక కారణాలతో ఇప్పటికీ తెరుచుకోని గది**
- **గతంలో తెరిచారన్న ఆరోపణలను తీవ్రంగా ఖండించిన ట్రావెన్‌కోర్ రాజకుటుంబం**

**నేషనల్ బ్యూరో, ప్రజాస్వరం :**

ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన కేరళలోని శ్రీ పద్మనాభస్వామి ఆలయంలో అత్యంత రహస్యమైన 'బినేలమాళిగ' తెరిచే అంశం మరోసారి తీవ్ర చర్చనీయాంశంగా మారింది. దాదాపు ఐదేళ్ల విరామం తర్వాత తెరపైకి వచ్చిన ఈ వివాదంపై తుది నిర్ణయం తీసుకునే కీలక బాధ్యతను ఆలయ తంత్రికే (ప్రధాన పూజారి) అప్పగించారు. దీంతో ఈ మిస్టరీ వీడుతుందా లేదా అనే ఉత్కంఠ మళ్లీ మొదలైంది. గురువారం తిరువనంతపురంలో ఆలయ పాలక మండలి, సలహా మండలి సంయుక్త సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధి బినేలమాళిగ అంశాన్ని ప్రస్తావించారు. 2020లో సుప్రీంకోర్టు దీనిపై నిర్ణయం తీసుకునే అధికారాన్ని కమిటీల విచక్షణకే వదిలేసినా, ఇప్పటివరకు ఎలాంటి ముందడుగు పడలేదని ఆయన గుర్తుచేశారు. అయితే, ఈ కీలక సమావేశానికి ఆలయ తంత్రి గైర్హాజరయ్యారు. ఈ నేపథ్యంలో, కమిటీలు ఈ సున్నితమైన విషయంపై తుది నిర్ణయాన్ని తంత్రికే వదిలేశాయి. భవిష్యత్తులో ఆయన తన నిర్ణయాన్ని తెలియజేయాల్సి ఉంటుంది. శ్రీ పద్మనాభస్వామి ఆలయంలో మొత్తం ఆరు నేలమాళిగలు ఉండగా, వాటిలో అపారమైన బంగారం, వజ్రాలు, అమూల్యమైన కళాఖండాలు ఉన్నట్లు ప్రచారంలో ఉంది. ఇప్పటికే ఐదు నేలమాళిగలను తెరిచారు. కానీ, ఆధ్యాత్మిక కారణాలు, నిర్మాణపరమైన ఆందోళనల కారణంగా బినేలమాళిగను మాత్రం ఇప్పటివరకు తెరవలేదు. దీని చుట్టూ అనేక రహస్యాలు, పురాణగాథలు ప్రచారంలో ఉన్నాయి. గతంలో సుప్రీంకోర్టు నియమించిన మాజీ కాగ్ వినోద్ రాయ్ తన నివేదికలో బినేలమాళిగను ఇదివరకే రెండుసార్లు తెరిచారని పేర్కొన్నట్లు వచ్చిన వార్తలు పెనుదుమారం రేపాయి. అయితే, ఒకప్పుడు ఆలయ నిర్వాహకులుగా ఉన్న ట్రావెన్‌కోర్ రాజకుటుంబం ఈ వాదనను తీవ్రంగా ఖండించింది. బినేలమాళిగ ఎన్నడూ తెరవలేదని, దాని పవిత్రతను కాపాడాలని వారు గట్టిగా చెబుతున్నారు. ఆలయ నిర్వహణలో ఆర్థిక అవకతవకలు జరుగుతున్నాయని భక్తులు ఆరోపించడంతో 2011లో సుప్రీంకోర్టు ఈ వ్యవహారంలో జోక్యం చేసుకున్న విషయం తెలిసిందే. ఇప్పుడు అందరి దృష్టి ఆలయ తంత్రి తీసుకోబోయే నిర్ణయంపైనే నిలిచింది.



# అపాయింట్మెంట్ రాకుండా అడ్డుకున్నారు

(మొదటి పేజీ తరువాయి)

చేస్తున్నారు.. జాతీయ స్థాయిలో పోరాటం జరగాలని భావించాం.. లోక్ సభ, రాజ్యసభ లో కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించేందుకు ఢిల్లీకి వచ్చాం.. ఖర్గే, రాహుల్ లు తెలంగాణ ప్రక్రియను సమర్ధించారు.. సంపూర్ణ మద్దతు పలికారు.. దేశ స్థాయిలో జనగణన లో కులగణన చేర్చాలని, పార్టీ అగ్రనేతలు చెప్పారు.. రాహుల్, ఖర్గే, సోనియాలు ఓబీసీలకు అండగా ఉన్నారు.. గల్లీ లో ఉండి మాట్లాడితే కుదరదు అని.. ఢిల్లీలో మోడీ పై నిరసన చేపట్టాలని వచ్చాం. నిన్న జంతర్ మంతర్ లో ధర్నా చేశాం.. మా ధర్నాకు ఇండియా కూటమి ఎంపీలు మద్దతు పలికారు.. రాష్ట్రపతిని కలిసేందుకు 10 రోజుల క్రితమే అపాయింట్మెంట్ కోరాం.. మేం అపాయింట్మెంట్ అడిగాక, రాష్ట్రపతిని మోడీ, అమిత్ షాలు కలిశారు.. వాళ్ళు ఏం మాట్లాడుకున్నారో మాకు తెలియదు.. మాకు అపాయింట్మెంట్ రాకుండా మోడీ, అమిత్ షా అడ్డుకున్నారు.. దురదృష్ట వశాత్తూ మాకు అపాయింట్మెంట్ ఇవ్వలేదు.. ఇది శోచనీయం, దారుణం అని మండిపడ్డారు.





# రెసిడెన్షియల్ పాఠశాలల్లో వెంటనే మౌలిక వసతులు కల్పించాలి

- **వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**
- **మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాల, బాలికల గురుకుల పాఠశాలల ఆకస్మిక తనిఖీ**

**వికారాబాద్, ఆగస్ట్ 7(ప్రజా స్వరం):**

వర్షాకాలంలో రెసిడెన్షియల్ పాఠశాలల్లో విద్యార్థులకు అన్ని రకాల మౌలిక వసతులు కల్పించేందుకు సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సూచించారు. వికారాబాద్ జిల్లా కేంద్రంలోని మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలను జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ గురువారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వికారాబాద్ పట్టణానికి సమీపంలోని శివ రెడ్డి పేట పరిధిలోని మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్ ను సందర్శించిన క్రమంలో భవనంలోని డార్మెంటరీ, భోజనశాల, తరగతి గదులను కలెక్టర్ పరిశీలించారు. వర్షాలతో భవన లీకేజీలను చూసి విద్యార్థుల సౌకర్యార్థం కావలసిన భవన మరమ్మతు పనులను చేపట్టేందుకు వెంటనే చర్యలు చేపట్టాలని పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఉమేష్ కు కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విద్యార్థుల యోగక్షేమాలను, వారి కావలసిన అవసరాలపై అడిగి తెలుసుకున్నారు. ఆకస్మిక తనిఖీల్లో జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ హర్ష్ చౌదరి, డిఎండబ్ల్యూఓ రాజేశ్వరి, ప్రిన్సిపాల్ డి. ప్రకాష్ లు ఉన్నారు.

**మెనూ ప్రకారం విద్యార్థులకు సకాలంలో పౌష్టికాహారాన్ని అందించాలి**

**జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్**

రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థిని, విద్యార్థులకు సకల సదుపాయాలు కల్పిస్తుందని వాటిని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్ అన్నారు. గురువారం వికారాబాద్ సంగం లక్ష్మి బాయి ఉన్నత పాఠశాలను జిల్లా అదనపు కలెక్టర్ అసిస్టెంట్ కలెక్టర్ హర్ష్ చౌదరి ల తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. క్లాస్ రూమ్ లోకి వెళ్లి విద్యార్థులకు విద్యా బోధన ఎలా చెప్తున్నారని అని టీచర్ ని అడిగి తెలుసుకున్నారు. క్లాస్ రూమ్ లో విద్యార్థులతో ముచ్చటించారు. ఆవరణలో పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వంట గది, టై లెట్స్, బియ్యం నాణ్యత మెనూ ప్రకారం విద్యార్థులకు సకాలంలో పౌష్టికాహారాన్ని అందించాలన్నారు. పరిశుభ్రమైన మంచినీటిని వాడాలన్నారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల తో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

# ఓవైసీ కుటుంబానికి సీఎం పదవి!

(మొదటి పేజీ తరువాయి)

మోడల్ ఆహా. గత జీహెచ్ఎంసీ ఎన్నికల్లో 50 సీట్లు రిజర్వ్ చేస్తే .. 31 మంది నాన్ బీసీలు గెలిచారు. రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి, కేసీఆర్‌లు సమాధానం చెప్పాలి. బీసీల మెడలు కోసి మజ్లిస్ చేతిలో పెడుతున్నారు. మజ్లిస్ పార్టీ చెప్పినట్లే నడుస్తారు.. పరిపాలన చేస్తారు. బీజేపీని అడ్డుకునేందుకు.. ఓవైసీ కుటుంబానికి ముఖ్యమంత్రి పదవి ఇచ్చినా ఆశ్చర్యం లేదు. తూతూ మంత్రంగా నిర్వహించిన సర్వే.. మోడల్ కాదు. సర్వే సమయంలో 25 శాతం ఇళ్లలోకి కూడా పోలేదు. బిల్ ఆమోదించాక రాష్ట్రపతికి పంపాల్సిన అవసరం లేదు. ఢిల్లీకి ఎందుకు పంపారు. బీసీలను మోసం చేయడంలో, అవినీతి చేయడంలో మేం నిరక్షరాస్యులం. ఓట్ల కోసం, అవినీతి కోసమో పార్టీలు మారము' అని కిషన్ రెడ్డి మండిపడ్డారు. 'సోనియా గాంధీని నేను ప్రశ్నిస్తున్నా. ఉన్నత స్థానంలో ఉన్న ద్రౌపది ముర్ము ను తెలంగాణ మంత్రి చేసిన మాటలు ఖండిస్తున్నా. రాష్ట్రపతిపై తెలంగాణ మంత్రి చేసిన మాటలకు సోనియా గాంధీ క్షమాపణ చెప్పాలి. భారత జాతికి సమాధానం చెప్పాలి. ఇలాంటి వ్యాఖ్యలు సిగ్గుచేటు. ఇది మహిళలను అవమానించడం. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి బీసీలకు అన్యాయం చెయ్యడంలో కాంగ్రెస్ కక్ష్య పూరితంగా వ్యవహరిస్తుంది. బీసీలకు రిజర్వేషన్లు ఇచ్చే కమిషన్‌ను కాంగ్రెస్ తొక్కి పెట్టింది. బీసీ కమిషన్‌కు రాజ్యంగా హోదా ఇచ్చింది బీజేపీ. కేంద్రమంత్రి వర్గంలో 27 శాతం బీసీలకు ప్రాతినిధ్యం ఉంది. ప్రధానిని కన్వర్టెడ్ బీసీ అంటారు. రేవంత్ రెడ్డి కన్వర్టెడ్ ముఖ్యమంత్రి. రాహుల్ రాజకీయాల్లోకి వచ్చి ఎన్ని ఏళ్లు అయ్యిందో, కాంగ్రెస్ కుంచించుకు పోతుంది. ఎన్నో రాష్ట్రాలలో కాంగ్రెస్ కు దిక్కు లేదు. రాహుల్ ప్రధాని అవుతాడో కాదో కానీ.. రేవంత్ మాత్రం ఘోరంగా ఓడిపోతాడు. రేవంత్ స్థాయికి మించి మాట్లాడుతున్నారు. వచ్చే ఎన్నికల్లో అవినీతి పార్టీలైన కాంగ్రెస్, బీఆర్ఎస్లకు ప్రత్యామ్నాయంగా ఎదుగుతాం. అసదుద్దీన్, అజహరుద్దీన్ బీసీలు అవుతారా. 10 శాతం ముస్లింల రిజర్వేషన్లు తొలగిస్తే.. బీసీ రిజర్వేషన్ల కోసం బాధ్యత తీసుకుంటా. రాష్ట్రపతి, ప్రధాన మంత్రితో మాట్లాడతా' అని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు.



# పనికి మాలిన మంత్రి ?

(మొదటి పేజీ తరువాయి)

పెత్తనం చేలాయించేటాయన ఇంకో జిల్లావారు అంటూ మండిపడ్డారు. రైతు ధర్నాలో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం, మంత్రులపై ఫైర్ అయ్యారు. 'మెదక్ జిల్లాకి ఓ పనికి మాలిన మంత్రి ఉన్నాడు. ఇంట్లో నుంచి బయటికి రాడు కానీ.. కమీషన్లు, పర్సంటేజీల గురించి మాత్రమే పట్టించుకుంటాడు. మన జిల్లా మంత్రి ఒకడైతే.. జిల్లా మీద పెత్తనం చేలాయించేటోడు ఇంకో జిల్లావాడు. వేరే జిల్లా వాడికి మన జిల్లా గురించి ఏం తెలుసు. మంత్రులు పర్సంటేజీలు తీసుకుని.. తనకి ఇవ్వడం లేదని జగ్గారెడ్డి ఏడుస్తున్నాడు. కాంగ్రెస్ కార్యకర్తల కంటే మెదక్ జిల్లా కలెక్టర్ బాగా మాట్లాడుతున్నాడు. గాంధీ భవన్ నుంచి స్క్రిప్ట్ వస్తే బాగా చదువుతున్నాడు. కలెక్టర్‌కి ఇంత కూడా సిగ్గు శరం లేకుండా పోయింది' అని ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి ఓ దిక్కుమాలిన మంత్రి అని, జిల్లా ప్రాజెక్టులపై ఒక్క రోజు కూడా రివ్యూ చేయలేదు అని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి మండిపడ్డారు. కొత్త ప్రభాకర్ రెడ్డి ఇలా సంచలన వ్యాఖ్యలు చేయడం ఇదే మొదటిసారి ఏం కాదు. గతంలో చాలాసార్లే ప్రభుత్వంపై మండిపడ్డారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పడగొట్టాలని రియల్టర్లు చూస్తున్నారని, ఎంత ఖర్చయినా పర్లేదు ఆ డబ్బులు తాము ఇస్తామని చెప్పారని వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. కొత్త ప్రభాకర్ రెడ్డి వ్యాఖ్యలపై కాంగ్రెస్ నేతలు ఎలా కౌంటర్ ఇస్తారో చూడాలి.

# ఆ పది మంది పని ఖతం

- **కాంగ్రెస్ పాలనలో ఫిరాయింపు ఎమ్మెల్యేల పరిస్థితి ఆగమాగం**
- **సుప్రీంకోర్టు అడిగితే తాము బీఆర్ఎస్‌లోనే ఉన్నాం చెబుతున్నారు**
- **రేవంత్ సమక్షంలో వేసుకున్న కండువా దేవుడిది అంటున్నారు**
- **బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

**తెలంగాణ బ్యూరో, ప్రజాస్వరం :**



రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పాలన వచ్చాక ఆ పది మంది ఎమ్మెల్యేల పరిస్థితి ఆగమాగం ఉందని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. తాజాగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సుప్రీంకోర్టు అడిగితే తాము బీఆర్ఎస్‌లోనే ఉన్నాం.. అది దేవుని కండువా అంటున్నారన్నారు.. సీఎం ఎలా ఉండాలో నాయకత్వం ఎలా ఉండాలో చూపెట్టింది కేసీఆర్.. ఎలాంటి పనులు, ఎలాంటి భాష మాట్లాడొద్దు, ఎలా ఉండొద్దో చెప్పింది రేవంత్ రెడ్డి అని విమర్శించారు. ఢిల్లీ వెళ్తే తనకు అపాయింట్మెంట్ ఇవ్వట్లేదు.. అప్పు పుడుతా లేదు అని రేవంత్ రెడ్డి అంటున్నారని గుర్తు చేశారు. ఇచ్చిన హామీలు నెమ్మదిగా అమలు చేయాలని.. 100 రోజుల్లో అమలు చేస్తా అని చెప్పి ఇప్పటికి అమలు చేయటం లేదన్నారు. తనను కోసుకొని తిన్న అప్పు పుడుతా లేదు అని ఒక ముఖ్యమంత్రి అనొచ్చా? అని ప్రశ్నించారు. మొన్న రేషన్ కార్డుల పంపిణీలో మా అక్క సబితా ఇంద్రారెడ్డిని అవమానించారన్నారు. ఓడి పోయిన వ్యక్తులు స్టేజి మీద కూర్చుంటున్నారన్నారు. ధైర్యంగా ఎదుర్కొంది మా సబితా అక్క.. హోమ్ మంత్రిగా పని చేసిన వ్యక్తిని పోలీసులు అడ్డుకున్నారని కేటీఆర్ తెలిపారు. మళ్ళీ తమ అధికారం వచ్చాక ఎవర్ని వదిలిపెట్టమని హెచ్చరించారు. "మొన్న ఐఏఎస్ ఆఫీసర్లు కూడా రేషన్ కార్డులు ఇవ్వలేదు అని అబద్ధాలు చెప్పవచ్చా. రెండు ఏళ్ల తర్వాత అధికారంలోకి వస్తాం. బరాబర్ వారిపై చర్యలు తీసుకుంటాం. వారి పేర్లు అన్ని రాసిపెట్టుకుంటున్నాం. వికారాబాద్ కలెక్టరేట్ మీ దగ్గర చేశాం. ప్రతి రంగాన్ని పదేళ్లలో అభివృద్ధి చేశాం. అభివృద్ధి చేసిన అనేక విషయాలు మేము చెప్పుకోలేకపోయాం. పెళ్లి పెట్టుకున్న రోజే తులం బంగారం ఇస్తామన్నారు. ఇవ్వలేదు.. ఈ దుర్మార్గ పాలన తెలంగాణ మళ్ళీ 100 యేళ్లు వెనక్కి పోతుంది.. తినే పళ్లెంలో మన్ను పోసుకున్నం అని బాధ పడుతున్నారు. రైతుల పరిస్తితి ఆగం అయ్యింది. ఆనాటి రోజులు అన్నాడు అవే రోజులు మళ్ళీ తెచ్చిండు రేవంత్ రెడ్డి. రుణమాఫీ ఇప్పటి వరకు చేయలేదు. ఒక్క సంవత్సరం కడుపు గట్టుకుంటే.. రుణమాఫీ అన్నాడు. చెప్పిన లెక్కలకు ఇచ్చిన లెక్కలకు పొంతన లేదు. దమ్మున్న నాయకుడు అయితే బీసీ రిజర్వేషన్లు సాధించుకొని వస్తా అని చెప్పాలి. కేసిఆర్ నాడు ఢిల్లీ వెళ్లి తెలంగాణ సాధించుకొని వస్తా అని చెప్పి కేంద్రం మెడలు వంచి తెచ్చారు. కానీ ఢిల్లీ వెళ్లి ఉపన్యాసాలు ఇచ్చి వస్తున్నారు. ఈ పనికి అక్కడికి వెళ్ళటం ఎందుకు.. 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామన్నారు కామారెడ్డి డిక్లరేషన్ అన్నారు. రాహుల్ గాంధీ ప్రధాని అయితేనే 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని చెప్పారా ఆనాడు. ఓట్లేయండి అన్నారు.. ఇప్పుడు మాట మారుస్తున్నారు. 20 నెలల నుంచి కేసిఆర్ ఆరోగ్యం దృష్ట్యా ఇంట్లో ఉన్నాడు. సైలెంట్ గా ఉన్నాడు. కానీ ఈ 20 నెలల్లో రోజు కేసిఆర్ పేరు తలవకుండ ఉండరు. ఇంట్లో కూడా నిద్రలో కేసీఆర్ పేరే తలుస్తున్నారేమో." అని కేటీఆర్ వ్యాఖ్యానించారు.

# ఈసీ చేతిలో ప్రజాస్వామ్యం ఖూనీ

(మొదటి పేజీ తరువాయి)



జాబితా విశ్వసనీయతపై ఆయన తీవ్ర అనుమానాలు వ్యక్తం చేశారు. "అసలు ఓటర్ల జాబితా కచ్చితంగా ఉందా? సరైన వ్యక్తులు ఓటు వేయగలుగుతున్నారా? ప్రజల్లో తీవ్రమైన అనుమానాలు ఉన్నాయి, వాటికి బలమైన కారణాలు కూడా ఉన్నాయి" అని రాహుల్ అన్నారు. మహారాష్ట్రలో లోక్‌సభ ఎన్నికలు, అసెంబ్లీ ఎన్నికల మధ్య కేవలం ఐదు నెలల వ్యవధిలో ఏకంగా కోటి మంది కొత్త ఓటర్లు ఎలా పెరిగారని ఆయన ప్రశ్నించారు. "లోక్‌సభ ఎన్నికల్లో మహారాష్ట్రలో మేము ఘన విజయం సాధించాం. కానీ కొన్ని నెలల్లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తుడిచిపెట్టుకుపోయాం. ఈ మధ్యలో కోటి మంది కొత్త ఓటర్లు పుట్టుకొచ్చారు. దీనిపై వివరణ ఇవ్వాలని ఈసీని కోరినా వారి నుంచి సమాధానం లేదు" అని ఆయన పేర్కొన్నారు. అంతేకాకుండా, హర్యానా, మధ్యప్రదేశ్‌లలో ఒపీనియన్ పోల్స్‌కు, తమ అంతర్గత సర్వేలకు, వాస్తవ ఫలితాలకు మధ్య భారీ వ్యత్యాసం ఉందని, ఫలితాలను ముందుగానే నిర్దేశించినట్లుగా ఉందని రాహుల్ ఆరోపించారు. మహారాష్ట్రలో పోలింగ్ కేంద్రాల వద్ద పెద్దగా క్యూలు లేనప్పటికీ, సాయంత్రం 5 గంటల తర్వాత పోలింగ్ శాతం అమాంతం పెరిగిపోవడం వెనుక ఆంతర్యమేమిటని నిలదీశారు. విశ్లేషణ కోసం ఓటర్ల జాబితా సాఫ్ట్ కాపీలను ఈసీ ఉద్దేశపూర్వకంగా నిరాకరిస్తోందని, సీసీటీవీ ఫుటేజ్‌ను ధ్వంసం చేస్తోందని రాహుల్ ఆరోపించారు. "ప్రధాని మోదీ కేవలం 25 సీట్ల మెజారిటీతో ఉన్న ప్రధాని. ఆయన అధికారంలో కొనసాగాలంటే 25 సీట్లను దొంగిలిస్తే సరిపోతుంది. అందుకే ఎన్నికల సంఘం నిజాలను కప్పిపుచ్చుతోంది" అని రాహుల్ గాంధీ తీవ్ర వ్యాఖ్యలు చేశారు.



# అందుకే రాలేదు

- **రాహుల్, ఖర్గే శిబుసోరేన్ అంత్యక్రియలకు వెళ్లారు**
- **ఢిల్లీలో బీసీ రిజర్వేషన్ ధర్నాకు అందుకే గైర్హాజరు**
- **క్లారిటీ ఇచ్చిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**

**నేషనల్ బ్యూరో, ప్రజాస్వరం :**

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కోరుతూ టీపీసీసీ ఆధ్వర్యంలో ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద జరిగిన మహాధర్నాకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే గైర్హాజరైన విషయం తెలిసిందే. ఈ అంశంపై చిట్ చాట్ లో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్లారిటీ ఇచ్చారు. ఢిల్లీ ధర్నాకు ఇండియా కూటమి నేతలు వచ్చారని తెలిపారు. రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే జార్ఖండ్ మాజీ సీఎం శిబుసోరేన్ అంత్యక్రియలకు వెళ్లారని అందుకే గైర్హాజరైనట్టు తెలిపారు. ఇండియా కూటమిలో కీలక నేత చనిపోతే పోకుంటే ఎలా..? అని ప్రశ్నించారు. కాంగ్రెస్‌కి పుస్తకాలు రాసే అలవాటు ఉంటే. పదేళ్లలో ఎన్నో పుస్తకాలు రాసే వాళ్ళమని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. కేటీఆర్.. 20 నెలలకే పేర్లు రాసి పెడతా అంటున్నారని.. తాము పదేళ్లలో ఎంతో ఇబ్బంది పడ్డామన్నారు. వాళ్ళ లాగ తాము అరెస్టులు.. కేసులు పెట్టడం లేదన్నారు. నో పాలిటిక్స్... తనకు అభివృద్ధి ముఖ్యమన్నారు. నేషనల్ హైవే పనుల మీద ఢిల్లీలో ఉన్నట్లు తెలిపారు. ఏఎంఆర్పీ లైనింగ్ టెండర్లు వచ్చే నెల ఉంటుంది. ఎస్సెల్బీసీ పూర్తి చేద్దాం అనుకుని పని మొదలుపెడితే.. దిష్టి తగిలినట్టుంది.. కూలిందన్నారు. జగదీష్ రెడ్డి లాంటి వాళ్ళ పేర్లు నా ముందు తియ్యకండి. జగదీశ్ రెడ్డి లెవెల్‌కి నన్ను దిగజార్చకండని అసహనం వ్యక్తం చేశారు. సినిమా కార్మికుల సమస్యలపై స్పందిస్తూ.. రేపు సమావేశం నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. దిల్ రాజు వాళ్ళను రేపు రమ్మని చెప్పానని, కార్మికుల సమస్యలపై చర్చ చేసి మాట్లాడతానన్నారు.

# సిట్ తవ్వకాల్లో పురుషుడి అస్థిపంజరం బయటపడింది : కర్ణాటక హోంమంత్రి



**ధర్మస్థల , ప్రజాస్వరం:**

దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ధర్మస్థల సామూహిక ఖననాల కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసును చేధించడం కోసం ప్రత్యేక దర్యాప్తు బృందం జరుపుతున్న తవ్వకాల్లో పురుషుడి అస్థిపంజరం తోపాటు పలు మానవ ఎముకలు లభ్యమయ్యాయని కర్ణాటక హోంశాఖ మంత్రి జీ పరమేశ్వర తొలిసారి అధికారికంగా ధృవీకరించారు.ఇవాళ బెంగళూరులో విలేకరులతో మాట్లాడిన హోంమంత్రి పరమేశ్వర.. కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. ఒక వ్యక్తి తాను 13 ప్రదేశాల్లో మృతదేహాలను పాతిపెట్టినట్లు ఫిర్యాదు చేశాడు. అతని వాంగ్మూలం ఆధారంగా సిట్ బృందాలు ఆయా ప్రదేశాల్లో తవ్వకాలు చేపట్టాయి. ఆరో ప్రదేశంలో ఒక పురుషుడి అస్థిపంజరం దొరికింది. మరో కొత్త ప్రదేశం లోనూ కొన్ని ఎముకలు లభ్యమయ్యాయి. లభ్యమైన అన్ని అవశేషాలను ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబొరేటరీ (FSL) కి పంపాం' అని చెప్పారు. 13వ స్థానంలో మాత్రం ఇంకా ఏమీ దొరకలేదన్నారు. మెజిస్ట్రేట్ ముందు ఫిర్యాదుదారు సెక్షన్ 164 కింద వాంగ్మూలం ఇస్తూ.. తాను వందల సంఖ్యలో మృతదేహాలను పూడ్చిపెట్టినట్లు చెప్పడంతో ప్రభుత్వం ఈ కేసును తీవ్రంగా పరిగణించి సిట్ ఏర్పాటు చేసిందని పరమేశ్వర తెలిపారు. దర్యాప్తులో ప్రభుత్వం ఎలాంటి జోక్యం చేసుకోదని, శాస్త్రీయంగా, సాంకేతిక పరిజ్ఞానంతో నిజానిజాలు నిగ్గు తేల్చాలని సిట్‌కు పూర్తి స్వేచ్ఛనిచ్చామని ఆయన చెప్పారు.



# మూత్ర విసర్జనకు ఆగిన మహిళపై సామూహిక అత్యాచారం!

**ఒడిశా , ప్రజాస్వరం:**


రోడ్డు పక్కన మూత్ర విసర్జన కోసం ఆగిన గిరిజన మహిళ పై ముగ్గురు వ్యక్తులు సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. అనంతరం ఆమెను విడిచిపెట్టి అక్కడి నుంచి పారిపోయారు. ఒడిశా రాష్ట్రంలోని అంగుల్ జిల్లాలో ఆదివారం మధ్యాహ్నం ఈ ఘటన చోటుచేసుకుంది. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.వివరాల్లోకి వెళ్తే.. అంగుల్ జిల్లాకు చెందిన ఒక గిరిజన మహిళ ఈ నెల 3న తన మేనల్లుడితో కలిసి బైక్‌పై చెండిపాడా ఏరియాలోని ఆస్పత్రికి వెళ్లింది. ఆస్పత్రి నుంచి తిరిగి వెళ్తూ మార్గమధ్యలో ఓ పెట్రోల్ పంపు దగ్గర వారు ఆగారు. అక్కడ బైకులో పెట్రోల్ పోసుకుని, పక్కనే ఉన్న హోటల్‌లో భోజనం చేశారు. ఆ తర్వాత మహిళ మేనల్లుడు హోటల్‌లో కూర్చోగా.. మహిళ మూత్రవిసర్జన కోసం రోడ్డు పక్కన చెట్లలోకి వెళ్లింది. అది గమనించిన ముగ్గురు వ్యక్తులు ఆమెను ట్రాక్టర్‌పై మరింత లోపలికి తీసుకెళ్లి సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. అనంతరం ఆమెను విడిచిపెట్టారు. సదరు మహిళ ఇంటికి చేరుకున్న తర్వాత కుటుంబసభ్యులకు విషయం చెప్పింది. ఈ నెల 5న పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసిన పోలీసులు ఆగస్టు 6న నిందితులు ముగ్గురిని అరెస్టు చేశారు. వారిలో ఇద్దరు మైనర్‌లు అని చెప్పారు.



# కేంద్ర ప్రభుత్వ పథకాలపై విస్తృత ప్రచారం

**జూలూరుపాడు, ప్రజాస్వరం :**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండల కేంద్రంలో కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను తెలియజేస్తూ గురువారం బీజేపీ మండల కమిటీ విస్తృత ప్రచారం నిర్వహించింది. మెయిన్ రోడ్‌లో షాపు షాపుకు తిరుగుతూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి దొడ్డ అరుణ, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి చిలుకూరి రమేశ్ మాట్లాడుతూ.. ప్రధాని మోదీ నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు చేపట్టినట్లు తెలిపారు. ఎరువులపై సబ్సిడీ, ప్రతి మనిషికి నెలకి 5 కిలోల రేషన్ బియ్యం, బీమా పథకాలు, ఉచిత గ్యాస్ పథకం, ఇంటి నిర్మాణానికి ఆర్థిక చేయూత వంటి ఎన్నో పథకాలను అమలు చేస్తున్నదని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఏ పథకం తెచ్చినా పార్టీలకు సంబంధం లేకుండా ఇస్తున్నది. అదే తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు చెందాల్సిన సంక్షేమ పథకాలు కాంగ్రెస్ కార్యకర్తలు అయితే మాత్రమే అందజేస్తుందని దుయ్యబట్టారు.కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే నిధులు కూడా రాష్ట్ర ప్రభుత్వం తన ఖాతాలో వేసుకుని గొప్పలు చెప్పుకుంటున్నదన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే ప్రజలు కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం చెప్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు మాదినేని సతీశ్, బీజేపీ మండలాధ్యక్షుడు భూక్య రమేశ్, సిరిపురపు ప్రసాద్, తెల్లం నరసింహారావు, నిమ్మటూరి రామారావు, బాలకిషన్, గుగులోత్ రాంబాబు, భూక్య రవి, సిరిపురపు గోపాలరావు, నరవనేని కృష్ణ పాల్గొన్నారు.





# చేనేత క్లస్టర్ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటుకు కృషి : బండారు దత్తాత్రేయ

**భూదాన్ పోచంపల్లి,** భూదాన్ పోచంపల్లి మండల కేంద్రంలో క్లస్టర్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి ఏర్పాటు చేయిస్తానని హర్యానా రాష్ట్ర మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ తెలిపారు. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లిని ఆయన సందర్శించారు. ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. చేనేత సహకార సంఘంలో ఇక్కత్ వస్త్రాలను పరిశీలించారు. స్థానిక పెండెం వైకుంఠం, కడవేరు శేఖర్ కార్మికుల ఇంటిని సందర్శించి చేనేత మగ్గం, వస్త్రాల తయారీ ప్రక్రియ, రంగుల అద్దకం, నూలు పడకడం ప్రక్రియలను ఆయన పరిశీలించారు. చేనేత సహకార సంఘంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి దత్తాత్రేయ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. చేనేత కార్మికుల బతుకుల్లో వెలుగులు నింపినప్పుడే లక్ష్మణ్ బాపూజీకి ఘనమైన నివాళులు అర్పించినట్లు అవుతుందన్నారు. చేనేత వస్త్రాలకు దేశ విదేశాలలో మంచి డిమాండ్ ఉందన్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జోక్యం తీసుకుని మార్కెటింగ్ వ్యవస్థను కల్పిస్తే పరిశ్రమ మరింత బలోపేతం అవుతుందని తెలిపారు. ప్రభుత్వ కార్యాలయంలో చేనేత దుస్తులు వినియోగించేలా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. వ్యవసాయం తర్వాత అత్యధిక మందికి ఉపాధి కల్పిస్తుంది చేనేత రంగమని, చేనేత పరిశ్రమను ప్రభుత్వం ప్రోత్సహించవలసిన అవసరం ఉందన్నారు. చేనేత సహకార సంఘాలు పటిష్టం చేయాలని, చేనేత సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలన్నారు. చేనేత సంఘాల్లో నిల్వ ఉన్న వస్త్రాలను ప్రభుత్వం కొనుగోలు చేసి కార్మికులకు ఉపాధి కల్పించాలని, కార్మికులకు ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు వన్నాల శ్రీరాములు, కర్నాటి ధనంజయ, పద్మశాలి మహాజన సంఘం అధ్యక్షుడు సీత శ్రీరాములు, టై అండ్ డై అసోసియేషన్ అధ్యక్షుడు భారత లవకుమార్, గౌరవాధ్యక్షుడు కర్నాటి బాలరాజు, అసెంబ్లీ కన్వీనర్ చిక్క కృష్ణ, జిల్లా కార్యదర్శి ఎన్నం శివకుమార్, మాజీ సర్పంచ్ నోముల గణేశ్, చేనేత సహకార సంఘం మాజీ అధ్యక్షుడు భారత వాసుదేవ్, జిల్లా నాయకుడు గంజి బసవలింగం, సంఘం మేనేజర్ రుద్ర ఆంజనేయులు, నాయకులు భారత బాలరత్నం, గంజి కృష్ణ, గంజి బాలరాజు, మంగళపల్లి రమేశ్, దశరథ పాల్గొన్నారు.



# తీవ్ర దుర్భిక్షం.. గాజాలో 197కి చేరిన ఆకలి కేకలు

**గాజా , ప్రజాస్వరం**

యుద్ధంతో తల్లడిల్లుతున్న గాజా లో తీవ్ర దుర్భిక్ష పరిస్థితులు నెలకొన్నాయి. అక్కడ ఆకలి కేకలు రోజురోజుకూ మిన్నంటుతున్నాయి. సంపూర్ణంగా గాజా మొత్తం కరవు పరిస్థితి ఏర్పడింది. ఆహారం దొరక్క గాజా వాసులు ఆకలితో అల్లాడిపోతున్నారు. ఈ క్రమంలో ఆకలి కేకలకు ప్రజలు పిట్టల్లా రాలుతున్నారు. గత 24 గంటల్లో తీవ్రమైన కరవు, సోషకాహార లోపం కారణంగా మరో నాలుగు మరణాలు నమోదయ్యాయి. దీంతో ఇప్పటి వరకూ ఆకలితో మరణించిన వారి సంఖ్య 197కి చేరినట్లు గాజా మంత్రిత్వ శాఖ తాజాగా తెలిపింది. ఇందులో 96 మంది చిన్నారులే కావడం కలచివేస్తోంది. హమాస్‌ను శిక్షించే పేరుతో గాజాపై ఇజ్రాయెల్ యుద్ధం మొదలుపెట్టి 22 నెలలు కావస్తున్నది. ఆ లక్ష్యం ఎప్పుడు నెరవేరుతుందో తెలియదు గానీ 20 లక్షల మంది గాజావాసులు మాత్రం నిత్యం నరకం అనుభవిస్తున్నారు. ఎడతెరిపి లేకుండా జరుపుతున్న దాడులతో ఇజ్రాయెల్ సాగిస్తున్న దురాక్రమణ యుద్ధం అన్ని హద్దులూ దాటిపోయిందని చెప్పవచ్చు. ఇజ్రాయెల్ దాడుల్లో మరణించినవారి సంఖ్య 60 వేలు దాటడం ప్రపంచాన్ని దిగ్భ్రమకు గురిచేస్తున్నది. మృతుల్లో అత్యధికులు మహిళలు, చిన్నపిల్లలే కావడం మరీ దారుణం. సుమారు రెండేండ్లుగా గాజా ఆహార కొరతను ఎదుర్కొంటున్నది. ఇటీవలి కాలంలో ఇజ్రాయెల్ అష్టదిగ్బంధం చేస్తుండటం వల్ల ఆహార పదార్థాలు బాధితులకు చేరుకోవడం గగనమవుతున్నది. ఫలితంగా పోషకాహార లోపం ప్రమాదకర స్థాయికి చేరుకుందని సుమారు వందకు పైగా అంతర్జాతీయ ఏజెన్సీలు పేర్కొన్నాయి. గాజాలో ప్రతి ఐదుగురు పిల్లల్లో ఒకరు తీవ్రమైన పోషకాహార లోపంతో బాధపడుతున్నారు. వారి సంఖ్య కేవలం రెండు నెలల్లోనే మూడింతలు కావడం ప్రమాద ఘంటికలు మోగిస్తున్నది. గాజాలో ఆహార సమస్య సంక్షోభంగా మారుతున్నదని ఇది సూచిస్తున్నది. ప్రపంచదేశాలు, ముఖ్యంగా యూరోపియన్ యూనియన్ సహాయం అందించేందుకు ప్రయత్నిస్తున్నాయి. కానీ, ఇజ్రాయెల్ సహాయ బృందాల పైనా దాడులు జరుపుతుండటం తీవ్రమైన మానవీయ సంక్షోభానికి దారితీసింది.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి : మున్సిపల్ కమిషనర్



**నీలగిరి, ప్రజాస్వరం:**

వర్షాల నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రభలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నల్లగొండ మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్ అన్నారు. గురువారం నల్లగొండ పట్టణంలోని ఏఆర్ నగర్‌లో విష జ్వరాలు ప్రబలే అవకాశం ఉన్న నేపథ్యంలో ఆయన కాలనీలో పర్యటించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వర్షాలు కురుస్తున్నందున మురికి నీరు అధికంగా వచ్చి దోమలు విపరీతంగా పెరిగే అవకాశం ఉందన్నారు. నీరు నిల్వ లేకుండా చూసుకోవాలన్నారు.దోమల ఉధృతి కారణంగా ప్రజలు డెంగ్యూ, మలేరియా వంటి జ్వరాల బారిన పడి ఆరోగ్యంతో పాటు ఆర్థిక ఇబ్బందులకు గురౌతున్నట్లు తెలిపారు. ఇంటితో పాటు చుట్టుపక్కల ప్రాంతాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. నీరు పోకుండా నిల్వ ఉంటే వెంటనే మున్సిపల్ అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. ప్రజలు ఒకటిరెండు రోజుల్లో జ్వరం తగ్గకపోతే వెంటనే దగ్గరలోని పీహెచ్‌సీకి రావాలని కోరారు. ఈ సమావేశంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ గడ్డం శ్రీనివాస్, నంద్యాల ప్రదీప్ రెడ్డి, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# చేనేత కళాకారుల ఆదాయం రెట్టింపు చేస్తా: మంత్రి నారా లోకేశ్

- **మంగళగిరిలో ఘనంగా జాతీయ చేనేత దినోత్సవ వేడుకలు**
- **చేనేత కార్మికులు కాదు, కళాకారులంటూ మంత్రి లోకేష్ ప్రశంస**

**మంగళగిరి , ప్రజాస్వరం**

యువగళంలో ఇచ్చిన హామీలను నెరవేర్చామని వెల్లడి చేనేత కార్మికులను కేవలం కార్మికులుగా కాకుండా, అద్భుతమైన డిజైన్లు సృష్టించే కళాకారులుగా గౌరవిస్తానని, వారి ఆదాయాన్ని రెట్టింపు చేయడమే తన లక్ష్యమని ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. మంగళగిరిలో జాతీయ చేనేత దినోత్సవం జరుపుకోవడం తన అదృష్టమని ఆయన పేర్కొన్నారు. గురువారం నాడు మంగళగిరి ఆటోనగర్‌లోని వీవర్ శాల వద్ద నిర్వహించిన 11వ జాతీయ చేనేత దినోత్సవ వేడుకల్లో ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన చేనేత ఉత్పత్తుల స్టాళ్లను, మగ్గాలను పరిశీలించారు.

ఈ కార్యక్రమంలో లోకేశ్ మాట్లాడుతూ, "దారానికి రంగు వేయడం నుంచి చీర నేసే వరకు నేతన్నలు పడే కష్టం నేను ప్రత్యక్షంగా చూశాను. అందుకే వారిని చేనేత కళాకారులుగా పిలుస్తున్నాను" అని అన్నారు. 2019 ఎన్నికల్లో ఓటమి చెందినప్పటికీ, మంగళగిరి ప్రజలు తనను సొంత కుటుంబ సభ్యుడిలా ఆదరించారని గుర్తుచేసుకున్నారు. ఆ ఓటమి తనలో కసి పెంచిందని, ఐదేళ్లు ప్రజలకు అండగా నియోజకవర్గంలోనే పనిచేయాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడే చేనేతలను ప్రోత్సహించడానికి 873 రాట్నాలను ఉచితంగా అందించామని, కరోనా కష్టకాలంలోనూ అండగా నిలిచామని లోకేశ్ వివరించారు. వీవర్ శాల ఏర్పాటు, టాటా తనేరా సంస్థతో ఒప్పందం వంటి చర్యల ద్వారా ఇప్పటికే చేనేతల ఆదాయం 30 శాతం పెరిగిందని, అయితే వారి ఆదాయం రెట్టింపు అయ్యేవరకు తాను సంతృప్తి చెందనని అన్నారు. స్వర్ణకారుల సంక్షేమం కోసం కూడా ప్రత్యేక సంఘం ఏర్పాటుచేసి ఆరోగ్య బీమా, ఆర్థికసాయం అందించినట్లు తెలిపారు. యువగళం పాదయాత్రలో చేనేతలను దత్తత తీసుకుంటానని చెప్పిన మాటను కొందరు ఎగతాళి చేశారని, కానీ చేనేత రంగాన్ని ప్రోత్సహించాలనే లక్ష్యంతోనే ఆ నిర్ణయం తీసుకున్నానని లోకేశ్ ఉద్ఘాటించారు. తన కుటుంబం మంగళగిరి చేనేత వస్త్రాలనే వినియోగిస్తుందని, జాతీయ నేతలను కలిసినప్పుడు మంగళగిరి శాలువాలనే బహూకరిస్తానని చెప్పారు. యువగళంలో చేనేతలకు ఇచ్చిన హామీలైన త్రిఫ్ట్ ఫండ్ పునరుద్ధరణ, చేనేత భరోసా కింద రూ.25వేల ఆర్థిక సాయం, స్వర్ణకారులకు కార్పొరేషన్ ఏర్పాటు వంటి హామీలను సీఎం చంద్రబాబు సహకారంతో నెరవేర్చామని లోకేశ్ ప్రకటించారు. ముఖ్యమంత్రి సహకారంతో మంగళగిరి నియోజకవర్గంలో సుమారు 200 అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని లోకేష్ వివరించారు. 31 కమ్యూనిటీ హాళ్లు, మోడల్ లైబ్రరీ, నాలుగు లేన్ల రహదారి, 100 పడకల ఆసుపత్రి, భూగర్భ డ్రైనేజ్, జెమ్స్ అండ్ జ్యూయలరీ పార్క్, ఎయిమ్స్ అభివృద్ధి వంటి పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. పద్మశాలీ సామాజిక వర్గానికి చెందిన నందం అబద్దయ్య, తమ్మిశెట్టి జానకమ్మ, చిల్లపల్లి శ్రీనివాసరావు వంటి వారికి రాష్ట్రస్థాయి పదవులు ఇచ్చి తగిన గుర్తింపు కల్పించామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి ఎస్. సవిత, సుచిత్ర ఎల్లా, పంచుమర్తి అనూరాధ, తమ్మిశెట్టి జానకీదేవి, పోతినేని శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.





# ముఖ్యమంత్రి వైద్య సహాయనిధి పేదలకు వరం లాంటిది

- **మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్**

**శామీర్ పేట ఆగస్టు 7(ప్రజా స్వరం)**

మూడుచింతలపల్లి మున్సిపాలిటీ జగ్గంగూడ గ్రామానికి చెందిన పురుషోత్తం రాజుకి గురువారం ముఖ్యమంత్రి వైద్య సహాయ నిధి చెక్కు అందించడం జరిగింది. ఈ సందర్భం గా మేడ్చల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నరసింహులు యాదవ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైద్య సహాయనిధి అనేది నిరుపేదలకు ఎంతో సహాయపడుతుందని మేడ్చల్ నియోజకవర్గంలో ప్రజలు ఏమైనా ఆరోగ్య సమస్యలు వచ్చి హాస్పిటల్లో అడ్మిట్ అయిన తర్వాత అయిన ఖర్చును నియోజక వర్గ ఇన్చార్జ్ తోటకూర వజ్రెష్ యాదవ్ సహకారంతో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అందించే ఆర్థిక సహాయం ఆ యొక్క పేద కుటుంబాలకు ఊరటనిచ్చే విధంగా ఉపయోగ పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమలో మేడ్చల్ వ్యవసాయ మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రవీందర్ రెడ్డి, మూడుచింతలపల్లి మున్సిపాలిటీ సేవాదళ్ అధ్యక్షులు మహమ్మద్ జాఫర్, గ్రామ శాఖ అధ్యక్షులు రవీందర్, మండల ప్రధాన కార్యదర్శి వీరారెడ్డి, యూత్ అధ్యక్షుడు ఆదిల్, జగ్గంగూడ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# అంగన్వాడీ కేంద్రాలలో తల్లిపాల వారోత్సవాలు

- **తల్లిపాలు బిడ్డకు అమృతం**

**శామీర్ పేట ఆగస్టు 7(ప్రజా స్వరం)**

శామీర్ పేట సెక్టార్. అద్రాస్ పల్లి 1,2 అంగన్వాడీ కేంద్రాలలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ నాగమణి మాట్లాడుతూ బిడ్డ పుట్టిన వెంటనే తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, 6 నెలలు నిండేవరకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, దీంతో పిల్లల్లో వ్యాధినిరోధక శక్తి పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గర్భిణీ స్త్రీలు, బాలింత తల్లులు, అంగన్వాడీ టీచర్లు లలితి, బాలమణి, ఆయాలు పాల్గొన్నారు.

# అర్హులైన విద్యార్థులు ఆన్ లైన్ లో దరఖాస్తులు చేసుకోవాలి : ఐటిఐ ప్రిన్సిపల్ వి.లలిత

**శామీర్ పేట ఆగస్టు 07(ప్రజా స్వరం)**



:అర్హులైన విద్యార్థులు ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోవాలని ఐటిఐ ప్రిన్సిపల్ వి. లలిత తెలిపారు. బుధవారం ఆమె మాట్లాడుతూ ఐటిఐలో చేరేందుకు ఆసక్తి కలిగిన, అర్హులైన విద్యార్థులు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. ఇప్పటికే ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు నేరుగా వాకింగ్ ఇంటర్వ్యూకు రావాలని తెలిపారు. ఈనెల 28 వరకు వాక్ ఇన్ ఇంటర్వ్యూ కొనసాగుతుందన్నారు. ఆసక్తిగల కొత్త అభ్యర్థులు వెబ్సైట్లో నమోదు చేసుకొని దరఖాస్తు చేసుకోవాలని, ఇప్పటికీ నమోదు చేసుకున్న అభ్యర్థులు మళ్ళీ నమోదు చేసుకోవాల్సిన అవసరం లేదని వారు వాక్ ఇన్ ఇంటర్వ్యూకు హాజరు కావాలన్నారు. అర్హత 10వ తరగతి ఉత్తీర్ణత కలిగిన వారు ఐటిఐలలో ప్రవేశం పొందవచ్చని, వయస్సు విద్యా సంవత్సరం ప్రారంభ తేదీ నాటికి ఈ సంవత్సరం ఆగస్ట్ 1 వ తేదీ నాటికి 14 సంవత్సరాలు నిండిన అభ్యర్థులు ప్రవేశానికి అర్హులని చెప్పారు. ఇప్పటికే దరఖాస్తు చేసుకొని ప్రవేశం పొందలేని అభ్యర్థులందరూ ప్రవేశం కోసం నేరుగా వాక్ ఇన్ రావచ్చన్నారు. శామీర్ పేట ప్రభుత్వ ఐటీఐలో ఖాళీగా ఉన్న సీట్లలో ప్రవేశం కోరుకునే అభ్యర్థులు ఉదయం 9:00 నుంచి మధ్యాహ్నం 1:00 గంటల వరకు హాజరు కావాలని తెలి పారు. ఇందులో పిట్టర్, ఎలక్ట్రిషియన్, నూతనంగా ఏర్పడిన ట్రేడ్లు శిక్షణ పొందుటకు ఏటీసీ సీఎన్ సీ మిషన్ టెక్నిషియన్ మెకానిక్, ఎలక్ట్రికల్ వెహికల్ ఇంజనీరింగ్ డిజైన్, టెక్నిషియన్ వర్చువల్ అనలైసిస్ అండ్ డిజైనర్, ఇండస్ట్రీస్ రోబోటిక్స్ అండ్ డిజిటల్ మ్యానుఫ్యాక్చరింగ్, టెక్నీషియన్ మ్యానుఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ అండ్ ఆటోమేషన్ టెక్నీషియన్, కోర్సుల్లో ఖాళీలు ఉన్నట్లు చెప్పారు. అర్హులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.






# కాంగ్రెస్, బీజేపీ రెండు పార్టీలు ములాఖత్

- **పార్లమెంట్ ఎన్నికల్లో రెండు పార్టీల మధ్య సహకారం**
- **రైతులు ఆశజీవులు అదే వారిని ఆగం చేసింది**
- **స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత రైతు బంధు ఉండదు...**
- **20 నెలల కాంగ్రెస్ పాలన లో 600 రైతు ఆత్మహత్య..**
- **మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి**
- **మెదక్ లో రైతు మహా ధర్నా**

**మెదక్ ఆగస్టు 07 (ప్రజా స్వరం):**

సీఎం రేవంత్ రెడ్డి ప్రధాని మోదీని విమర్శలు చేస్తే ఇక్కడి బీజేపీ నాయకులు ఎందుకు మౌనంగా వహిస్తున్నారని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ప్రశ్నించారు. మెదక్ కలెక్టరేట్ ధర్నా చౌక్ వద్ద రైతు మహా ధర్నా బీ అర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు పద్మా దేవేందర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి హరీష్ రావు, నిరంజన్ రెడ్డిలు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్, బీజేపీ రెండు పార్టీలు ఒక్కటే అనేందుకు రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలే నిదర్శనం గా అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో రెండు పార్టీల మధ్య చేసుకున్న సహకారమే ఒకటిగా బరిలో నిలిచాయని అన్నారు. మోదీ నీ పెద్దన్న ఆనందుకే కాంగ్రెస్ అధిష్ఠానం రేవంత్ రెడ్డి ను ఢిల్లీకి పిలిచి మరి అక్షింతలు వేయడంతో వారి మెప్పు కోసం మళ్ళీ మోడిని టార్గెట్ చేసి విమర్శలు చేసి అధిష్టానం మెప్పుకోసం ప్రయత్నం చేస్తున్నాడని తెలిపారు. బీజేపీ ప్రధాని పై రాష్ట్ర సీఎం ఒక వైపు ఘాటుగా విమర్శలు చేస్తే ఇద్దరు కేంద్ర మంత్రులు, 8 మంది ఎంపీ లు అందుకు రేవంత్ రెడ్డి పై మాట్లాడం లేదని నిలదీశారు. ఈటెల, కామరెడ్డి ఎమ్మెల్యే వేంకట రమణ రెడ్డి, మరో ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి మినహా బీజేపీ నేతలంతా కాంగ్రెస్ లో మిలాఖత్ అయ్యారని ఆరోపించారు. రాసి పెట్టుకోండి ఈ రెండు పార్టీలు ఒక్కటే అనే విషయం త్వరంలో రాష్ట్రంలో అందరికీ తెలిసి వస్తుందని చెప్పారు. పదేళ్ల బీ అర్ ఎస్ పాలనలో వ్యవసాయం అన్నిరంగాల్లో అగ్రగామిగా ఉంటే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత మళ్ళీ పాత రోజులు వచ్చాయన్నారు. కరెంట్ కోతలు, యూరియా కోసం చెప్పులు, రైతు బంధు కోసం నిరీక్షణ, ధాన్యం డబ్బులు మంజూరులో జాప్యం ఇలా అన్ని విషయాల్లో రైతాంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోందని చెప్పారు. రైతు బంధు 15 వేలు, రెండు లక్షల రుణ మాఫీ, సాగు చేసిన పంటకు బోనస్ అంటూ కాంగ్రెస్ పార్టీ చూపిన ఆశ కు రైతులు నమ్మి మోసపోయారన్నారు. పెట్టుబడి సాయం ఇవ్వడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలముందని, స్థానిక సంస్థల ఎన్నికల కోసమే ఇటీవల రైతు బంధు ఇచ్చిందని అన్నారు. మళ్ళీ కాంగ్రెస్ పార్టీని నమ్మి స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓట్లు వేస్తే రైతు బంధు పూర్తిగా బంధు కావడం తో పాటు వ్యవసాయ అవసరాలు కూడా అందని దుస్థితి మళ్ళీ వస్తుందని హెచ్చరించారు. పంట పండిస్తే బోనస్ లేదా ఇస్తామని చెప్పి హామీనిచ్చిన కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత సన్న రకం ధాన్యం కే ఇస్తామని మెలిక పెట్టీ అన్నదాతలను మోసం చేసిన విషయాన్ని గుర్తు చేశారు. రెండు లక్షల రుణ మాఫీ పై గొప్పలు చెప్పి 42 వేల కోట్ల రైతు రుణాలు ఉంటే 20 వేల కోట్లు కూడా చేయలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఎలాంటి ప్రణాళిక లేదని, యూరియా విషయంలో ప్రభుత్వం ఆరు నెలల ముందే ప్రణాళికలు సిద్ధం చేసి కేంద్రం కు పంపితే సకాలంలో యూరియా వస్తుందని, తమ ప్రభుత్వంలో అదే చేసి యూరియా కొరత రాకుండా చేస్తున్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతుల పై ఎలాంటి ప్రేమ లేదని, వారి దందాలు ముఖ్యం తప్పా రైతుల సమస్యలు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 20 నెలల్లో అవుతుందని, రాష్ట్రంలో రోజుకు ఒక రైతు ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. ప్రాజెక్టుల్లో నీరు ఉన్నా కూడా సాగుకు ఇవ్వలేదని విధంగా ప్రభుత్వ తీరు ఉందని, పాలకుల్లో సాగు పై ఎలాంటి అవగాహన లేకపోవడం వల్లే రైతులు అనేక కష్టాలు పడాల్సి వస్తుందని విమర్శించారు. కాంగ్రెస్ కు సరైన బుద్ధి చెప్పాలంటే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సరైన నిర్ణయం తీసుకునేలా రైతులకు అవగాహన కల్పించాలని కోరారు. రైతాంగం కూడా ప్రభుత్వ తీరును, కల్పిస్తున్న ఇబ్బందులను గుర్తించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా రెడ్డి, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్, శశిధర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి, మాజీ జెడ్పీ చైర్మన్ హేమలత శేఖర్ గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బట్టి జగపతి, తదితరులు పాల్గొన్నారు. ఈ మహాధర్నా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వచ్చిన మాజీ మంత్రి హరీష్ రావు కు ఫోన్ రావడంతో అక్కడి నుండి వెళ్లి పోవడం జరిగింది. సమావేశం అనంతరం మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి కలెక్టరేట్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు.





# పన్నుల వసూళ్ల పై ఉన్న శ్రద్ధ పారిశుధ్యం పై లేదు





**మేడ్చల్ ఆగస్టు 7 (ప్రజాస్వరం) :**

గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ :గతంలో ఉత్తమ గ్రామంగా వెలుగొందిన మునీరాబాద్ గ్రామం మున్సిపాలిటీలో విలీనమైన తర్వాత అపరిశుభ్రత,అధికారుల పర్యవేక్షణ లోపంతో ఉత్తిత్తి గ్రామంగా మారిందని, పన్నుల వసూళ్లపై ఉన్న శ్రద్ధ సమస్యల పరిష్కారంలో లేదని మునీరాబాద్ గ్రామ మాజీ సర్పంచులు గణేష్‌నేత చిట్టిమిల్ల, కైరంకొండ గణేష్‌నేత, గూడూరు శ్రీనాథ్ రెడ్డిలు అభిప్రాయపడ్డారు.మునీరాబాద్ వార్డ్ కార్యాలయంలో గురువారం వార్డ్ అధికారి అశ్వంత్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న వారు గ్రామంలో గత సంవత్సర కాలంగా అపరిస్కృతంగా ఉన్న వైకుంఠ దామం చుట్టూర డ్యామేజి అయిన దగ్గర పెన్సింగ్ వెయ్యాలని,డంపింగ్ యార్డ్ ని శుభ్రపరచి వినియోగంలోకి తేవాలన్నారు. 4 ఎకరాలలో విస్తరించి ఉన్న నర్సరీని, పార్క్ ను రీ ఓపెన్ చేసి ప్రజా ఉపయోగంలోకి తేవాలని కోరారు 2 ఎకరాలలో విస్తరించి ఉన్న క్రీడా ప్రాంగనంలోని పిచ్చి మొక్కలు, గడ్డి తొలగించి విద్యార్థులు, క్రీడాకారులు ఉపయిగించుకునేలా చర్యలు తీసుకోవాలని కోరారు.మెయిన్ రోడ్డును ప్రతిరోజూ, అంతర్గత రోడ్లను వారానికి ఒక సారి ఊడ్చాలని,రోడ్లపైకి నీటిని వదిళుతున్న వారిపై చర్యలు తీసుకొని రోడ్లను కాపాడాలని కోరారు. గ్రామంలోని ప్రతి రోడ్డుకు వెలుతురూ వచ్చేలా ఎల్ ఈ డి లైట్లు ఏర్పాటు చెయ్యాలని,నెలలో కనీసం మూడుసార్లైనా దోమల మందు పిచికారి చెయ్యాలని తెలిపారు.చెత్త సేకరణ వాహనం ఇంటింటికి వచ్చేలా చూడాలని, గల్లీలలో ఆరు బయట చెత్త వేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.పై సమస్యలపై సమావేశంలో పాల్గొన్న వారందరు కూలంకశంగా చర్చించి, పరిష్కార మార్గాలను కూడా సూచించడం జరిగిందని తెలిపారు.సమావేశానంతరం గ్రామ సమస్యలను లిఖిత పూర్వకంగా వార్డ్ అధికారికి అందచేసినట్లు తెలిపారు. సమస్యల పరిష్కారంలో తన వంతు కృషి చేస్తానన్న వార్డ్ అధికారికి గ్రామస్థులు, నాయకులు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు బలరాం రెడ్డి, మాజీ వార్డ్ సభ్యులు ఏనుగు నాగరాజు రెడ్డి, కుతాడి నరేందర్లు,గ్రామస్థులు బాలరాజు, సురేష్, బిక్షపతి, శ్రీనివాస్ రెడ్డి, వీరేష్, నాగరాజు, నరేష్,యాదగిరి, మాధవరెడ్డి, వెంకటేష్, శేఖర్,స్వామి, తదితరులు పాల్గొన్నారు.







# సీఐ కి రాఖీ కట్టిన మహిళా నాయకులు

**మెదక్ ఆగస్టు 07 (ప్రజా స్వరం)**

రక్షాబంధన్ కార్యక్రమం లో భాగంగా గురువారం బిజెపి జిల్లా మహిళా మోర్చా ఆధ్వర్యంలో గురువారం మహిళా మోర్చా ఆధ్వర్యంలో మెదక్ పట్టణంలోని పోలీస్ స్టేషన్ లో టౌన్ సీఐ, ఎస్ఐ, ఏ ఎస్ఐ లకు బీజేపీ మహిళా మోర్చా నాయకులు రాఖీలు కట్టి మిఠాయిలు తినిపించారు. సమాజ రక్షణ లో పోలీస్ సిబ్బంది పాత్ర కీలకమని మహిళా మోర్చా జిల్లా నాయకులు పట్లోళ్ల మల్లికా అశోక్ అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా నాయకురాలు బెండ వీణ, ఐతరం సంగీత, కాస ప్రవళిక, బక్కవారి నిర్మల, శ్యామల మౌలిక పాల్గొన్నారు.




# కోటి రూపాయల సిసి రోడ్ శంకుస్థాపన

- **టిపిసిసి చౌదరి సుప్రభాత రావు**

**రామయంపేట. 07.(ప్రజా సర్వం)**

మెదక్ జిల్లా రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలో అభివృద్ధి పనులకు టిపిసిసి సభ్యులు చౌదరి సుప్రభాత్ రావు శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే రోహిత్ రావు సహకారంతో మున్సిపాలిటీ పరిధిలోని మూడవ అవార్డు లో కోటి రూపాయలతో నిర్మించనున్న సిసి రోడ్, డ్రైనేజ్ నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు. స్థానిక ఆర్టీసీ బస్టాండ్ నుండి బీసీ కాలనీ వరకు కోటి రూపాయలతో సిసి రోడ్ నిర్మాణ పనులను నిర్వహిస్తున్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే రోహిత్ రావు మున్సిపాలిటీ అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని, ప్రత్యేక నిధులు తీసుకువచ్చి రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల్లో అభివృద్ధి పనులు నిర్వహిస్తామని తెలిపారు . ఈ కార్యక్రమంలోటిపిసిసి సభ్యులు చౌదరి సుప్రభాత్ రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రమేష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు సరాఫ్ యాదగిరి, మాజీ కౌన్సిలర్ చిలుక గంగాధర్, సుంకోజు దామోదర్, యేనిశెట్టి అశోక్ గుప్తా, యేనిశెట్టి సంతోష్ గుప్తా, తోట కిరణ్.పోచమ్మల అశ్విని శ్రీనివాస్, తోట కిరణ్, రామ్ రెడ్డి, అబ్రమైన నరేష్, వినయ్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.



# నిజాంపేటలో నూతన రేషన్ కార్డుల పంపిణీ

- **పాల్గొన్న ఎమ్మెల్యే, అదనపు కలెక్టర్.**

**నిజాంపేట. 07.( ప్రజా సర్వం )**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా గురువారం మెదక్ నియోజకవర్గ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు, మెదక్ అదనపు కలెక్టర్ నగేష్ నిజాంపేటలో కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాంలో మెదక్ నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి చెందలేదని విమర్శించారు. పదేళ్లుగా పేదలకు అందని రేషన్ కార్డులను కాంగ్రెస్ ప్రభుత్వం 18 నెలలోనే అందించింది అన్నారు. అనంతరం నంద గోకుల్ గ్రామస్తులు తమ పాఠశాల నుండి డిప్యూటేషన్ పై పంపిస్తున్న ఉపాధ్యాయుల డిప్యూటేషన్ రద్దు చేయాలని అలాగే ప్రీ ప్రైమరీ నీ అంగన్వాడీలకు అప్పగించాలని అంగన్వాడీ టీచర్లు వినతి పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఆర్డీవో రమాదేవి, తహసిల్దార్ శ్రీనివాస్, డిప్యూటీ తాసిల్దార్ రమ్యశ్రీ, రెవెన్యూ ఇన్స్పెక్టర్ ప్రీతి, ఇమద్, కాంగ్రెస్ నాయకులు చౌదరి సుప్రభాతారావు, అమర సేనా రెడ్డి, కోమట బాబు, గ్రామాల ప్రజలు ఉన్నారు.



# పరిగి నియోజకవర్గం లో బీఆర్ఎస్ పార్టీలో భారీగా చేరికలు

- **బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్,**
- **మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి ఆధ్వర్యంలో లో చేరికలు**

**వికారాబాద్, ఆగస్టు 7(ప్రజా స్వరం):**

తెలంగాణ భవన్ లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, వికారాబాద్ జిల్లా పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం పరిగి నియోజకవర్గానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బీ ఆర్ ఎస్ పార్టీలో చేరారు. పరిగి , పూడూరు మండలాలకు చెందిన మాజీ సర్పంచులు ,మాజీ వార్డు సభ్యులు, పలువురు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు పార్టీలో చేరడం జరిగింది. వారిని కేటీఆర్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.





# తహసిల్దార్ భవన నిర్మాణం త్వరలో పూర్తి చేస్తాం

- **పది సంవత్సరాలలో ప్రజలను మోసం చేసిన బీఆర్ఎస్ ప్రభుత్వం**
- **కొత్త రేషన్ కార్డుల పంపిణీ**
- **ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు**

**రామాయంపేట. 07.( ప్రజా సర్వం)**



మెదక్ జిల్లారామాయంపేట మండల కేంద్రంలోని రైతు వేదిక ఆవరణలో గురువారం ఏర్పాటు చేసిన కొత్త రేషన్ కార్డుల పంపిణీపది సంవత్సరాలు రాష్ట్రాన్ని పాలించిన టబీఆర్ఎస్ ప్రభుత్వం నిరుపేదలకు కనీసం ఒక కొత్త రేషన్ కార్డు కూడా మంజూరు చేయలేదని, డబుల్ బెడ్రూమ్ కూడా ఇవ్వని పరిస్థితి నెలకొందని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు అన్నారు. రామాయంపేట మండల కేంద్రంలోని రైతు వేదిక ఆవరణలో గురువారం ఏర్పాటు చేసిన కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తో కలిసి ఎమ్మెల్యే రోహిత్ రావు పాల్గొన్నారు. మండలానికి 1778 కొత్త రేషన్ కార్డులు మంజూరు కాగా, 1032 కొత్త కార్డులు నేడు లబ్ధిదారులకు అందజేశారు.2021 కొత్తగా రేషన్ కార్డ్ జాబితాలో సభ్యులను చేర్పించినట్టు వారు తెలిపారు. లబ్ధిదారులలకు కొత్త కార్డులు అందజేశారు. సెప్టెంబర్ నెల నుండి వారికి సన్న బియ్యం పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. ఏ గ్రామానికి వెళ్లిన 10 సంవత్సరాల క్రితం నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లు మాత్రమే దర్శనమిస్తున్నాయని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాతనే రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్నామని అన్నారు. పది సంవత్సరాలు ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేసారని బీఆర్ఎస్ నాయకులపై మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, ఆర్డీవో రమాదేవి, తహశిల్దార్ రజనీకుమారి, టీపీసీసీ సభ్యులు చౌదరి సుప్రభాత్ రావు, బ్లాక్ కాంగ్రెస్ రమేష్ రెడ్డి, ఎనిశెట్టి అశోక్ గుప్తా. దామోదర్. మాజీ కౌన్సిలర్ చిలుక గంగాధర్.మాజీ ఎంపీటీసీ నాగులు. పోచమ్మల అశ్విని శ్రీనివాస్. కామని రవి. మాజీ ఉప సర్పంచ్ హనుమంతరావు. పాండు నాయక్. గడిల నగేష్. కుమార్ సాగర్. బన్సీ నాయక్. సంతోష్.తో పాటు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

# భూభారతి, రెవెన్యూ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి: అదనపు కలెక్టరు విజయేందర్ రెడ్డి





**శామీర్ పేట ఆగస్టు 7(ప్రజా స్వరం)**

భూభారతి, రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టరు విజయేందర్ రెడ్డి రెవెన్యూ అధికారులను ఆదేశించారు. గురువారం భూభారతి, రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తుల పరిష్కార దిశలో భాగంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలోకీసర, ఘట్కేసర్ మండలాలలో పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను అదనపు కలెక్టరు పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టరు మాట్లాడుతూ భూభారతి ఆన్ లైన్ ద్వారా, రెవెన్యూ సదస్సులలో దరఖాస్తు దారులు ఇచ్చిన దరఖాస్తులు ఎంత వరకు పరిష్కారమయ్యాయని క్షుణ్ణంగా పరిశీలించి, దరఖాస్తుల పరిష్కారానికి అవుతున్న జాప్యానికి గల కారణాలను పరిశీలించారు. పరిష్కారానికి అవసరమైన సలహాలను సూచనలను అధికారులకు అందించారు. సాంకేతిక పరమైన ఏమైన ఇబ్బందులు ఉన్నట్లయితే వెంటనే క్లియర్ చేసుకోవాలని, దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఆన్ లైన్ లో మ్యానువల్ గా పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను తీసుకున్న చర్యలను అదనపు కలెక్టరు పరిశీలించారు.




# దేశ ప్రజల ఆకాంక్షే ఆపరేషన్ సింధూర్

**మెదక్ ఆగస్టు 07 (ప్రజా స్వరం)**

హర్ ఘర్ తీరంగా జిల్లా కార్యశాల మెదక్ జిల్లా బీజేపీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని పార్టీ కార్యకర్తలు దేశ ప్రజలతో కలిసి తీ రంగా యాత్ర, ఇతర దేశ భక్తి పూరిత కార్యక్రమాలను నిర్వహిస్తూ దేశ సమైక్యత, సమగ్రత కోసం ప్రతిజ్ఞ చేయాలని అన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దృఢమైన సంకల్పం, నిర్ణయాత్మక నాయకత్వానికి సాయుధ దళాల ధైర్యసాహసాలు, దేశ ప్రజల ఉమ్మడి ఆకాంక్షలు తోడవడంతో ఆపరేషన్ సిందూర్ గొప్ప విజయం సాధించిందనీ అన్నారు. మోదీ నాయకత్వంలో కొత్త సుసంపన్న, బలమైన, ఆత్మ నిర్బర్ భారత్ కు ఇది నిదర్శనం, ప్రతి పౌరుడికీ గర్వకారణం అన్నారు. ఆపరేషన్ సిందూర్ అఖండ విజయం తర్వాత దేశవ్యాప్తంగా ప్రజలు జాతీయ పతాకంతో దేశభక్తి కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శిలు శ్రీనివాస్, ఏం ఎల్ ఎన్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రాగి రాములు, స్థానిక సంస్థల జిల్లా ఇన్చార్జి పెద్ద రమేష్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ, అసెంబ్లీ కన్వీనర్ మధుసూదన్, జిల్లా నాయకులు ముక్క సుధాకర్, విజయ్ కుమార్, రాజేందర్ పట్టణ అధ్యక్షుడు నాయిని ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# అల్వాల్ లోని వేయి పడకల టీమ్స్ ఆసుపత్రి నిర్మాణం



- **పనులను పరిశీలించిన: మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి.**

**శామీర్ పేట ఆగస్టు 7(ప్రజా స్వరం)**

అల్వాల్ లోని వేయి పడకల టీమ్స్ ఆసుపత్రి నిర్మాణం పనులను మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి పరిశీలించారు. గురువారం అల్వాల్ లోని టీమ్స్ ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించి ఎప్పటి వరకు నిర్మాణం పూర్తవుతుందని ఇంకా ఎంత పని పెండింగ్లో ఉందని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. నర్సింగ్ కాలేజ్ ఎక్కడ నిర్మిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. పరిపాలన పరమైన అనుమతులు కొరకు సంబంధిత కార్యదర్శిలతో మాట్లాడుతానని కలెక్టర్ తెలిపారు. ఆసుపత్రి భవన నిర్మాణం మొత్తము 7 అంతస్తులలో నిర్మాణం జరుగుతుందని డిసెంబర్ 2026 వరకు పూర్తవుతుందని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు కలెక్టర్ కు వివరించారు. అదేవిధంగా ఆసుపత్రి నిర్వహణకు అవసరమైన భారీ వైద్య పరికరాలు అమర్చేందుకు అనుగుణంగా నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అల్వాల్ ఎమ్మార్వో రాములు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

